ప్రకాశం జిల్లా తేది:19.02.2025

**మహిళల భద్రత మనందరి భాద్యత... మహిళా పిర్యాదులు పరిష్కరించడానికి మనం ఎల్లప్పుడూ సంసిద్ధంగా ఉండాలి: ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏ ఆర్ దామోదర్, ఐ.పి.యస్., గారు**

**పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పాటించవలసిన ప్రవర్తన, ఫిర్యాదుల స్వీకరణ, వాటి సత్వర పరిష్కారంపై మహిళా పోలీస్ సిబ్బందికి దిశా నిర్దేశం చేసిన జిల్లా ఎస్పీ గారు**

మహిళలు/చిన్నారుల భద్రతే లక్ష్యంగా బుధవారం ఒంగోలు పోలీస్ కల్యాణ మండపంలోని అన్ని పోలీస్ స్టేషన్ల మహిళా సిబ్బందితో జిల్లా ఎస్పీ గారు సమావేశం నిర్వహించి పోలీస్ స్టేషన్లకు వచ్చే మహిళా పిర్యాదుదారుల పట్ల పోలీసులు ఎలా వ్యవహరించాలనే దానిపై అవగాహన కల్పించి పలు సూచనలు తెలియచేసారు.

ప్రతి ఒక్క పోలీస్ స్టేషన్లో ఉమెన్ హెల్ప్ డెస్క్ (మహిళా సహాయక కేంద్రం) వద్ద మహిళా సిబ్బంది ఉండాలని, మహిళలు/బాలలు పోలీస్ స్టేషన్‌కు వివిధ రకాల సమస్యలతో వచ్చినప్పుడు భయపడకుండా వారి పిర్యాదులు నిర్భయంగా చెప్పగలిగే వాతావరణాన్ని పోలీస్ సిబ్బంది కల్పించాలని, ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలతో మర్యాదగా, గౌరవంగా మాట్లాడాలని, వారిని ప్రత్యేకంగా ఉన్న మహిళా సహాయక కేంద్రం కూర్చోమని చెప్పి, త్రాగటానికి నీరు అందించాలని, వారి సమస్యను ఓపికగా వినాలని, సమస్యలను పరిష్కరించడానికి అన్ని విధాలా ప్రయత్నించాలని సూచించారు. కొన్ని సందర్భాలలో సాక్ష్యాలను సేకరించాలని, వాటిని జాగ్రత్తగా సీజ్ చేయాలన్నారు. ఫిర్యాదులను గోప్యంగా ఉంచాలని, వారి వ్యక్తిగత సమాచారం మరియు కేసు వివరాలను ఎవరితోనూ పంచుకోకూడదన్నారు.

పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన మహిళలు/పిల్లలకు తాగునీరు మరియు వెయిటింగ్ రూమ్ వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ గారు ఆదేశించారు. మహిళలకు అవసరమైన అన్ని సహాయాలను అందించాలని, వారికి న్యాయ సహాయం, వైద్య సహాయం లేదా ఇతర సహాయం వారికి అందించడానికి సిద్ధంగా ఉండాలన్నారు.

మహిళలు మరియు పిల్లల సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని, వారి ఫిర్యాదులపై వెంటనే చర్య తీసుకోని, కేసును త్వరగా విచారించి ముద్దాయిలకు శిక్షలు పడేవిధంగా అన్ని చర్యలు తీసుకోవాలని, మహిళల సమస్యలను పరిష్కరించడానికి మేము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, మహిళల భద్రతకై మనమందరం కలిసి పనిచేయాలని, మహిళలు సురక్షితంగా ఉంటేనే మన సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

పాఠశాలలు/కళాశాలలో పోలీసు సిబ్బంది వెళ్లి గుడ్ టచ్ & బ్యాడ్ టచ్, ఆకర్షణ ప్రేమ ప్రభావాలు, బాల్య వివాహాలు, ఈవ్ టీజింగ్ స్వీయ రక్షణలపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా సిబ్బంది సంక్షేమం దృష్ట్యా

ప్రతి పోలీస్ స్టేషన్ లోనూ ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరిగిందని, మహిళ సిబ్బంది కొరకు ప్రత్యేక మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పలు విషయాలపై అవగాహన కల్పించి సిబ్బందికి ఉన్న సందేహాలను నిపుణులు నివృత్తి చేశారు.

ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు, డిసిఆర్బి సిఐ దేవ ప్రభాకర్, ఆర్ఐలు రమణ రెడ్డి, సీతారామిరెడ్డి,ఒంగోలు టౌన్ మహిళా ఎస్సైలు రజియా సుల్తాన్, అనిత,కృష్ణ పావని, సువర్ణ, ఆర్ఎస్సై సురేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.












